క్లుప్తంగా

అనుమతి లేకుండా మట్టి తరలిస్తే సీజ్ చేస్తాం

మోపాల్: మండలంలో అనుమతులు లేకుండా నల్లమట్టి, మొరం, ఇసుక తరలిస్తే వాహనాలను సీజ్ చేస్తామని ఎస్సై యాదగిరి గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమంగా నల్లమట్టి తరలిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొరం, ఇసుక, నల్లమట్టి అనుమతులు తీసుకుని తరలించాలని, వాహనానికి సంబంధించి వే బిల్లు, ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

ప్రిన్సిపల్‌పై విచారణ

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని అర్సపల్లి మైనార్టీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్‌పై విచారణ చేపట్టారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన ఆహార పదార్థాలను సొంతానికి వాడుకుంటున్నట్లు గతంలో సాక్షి దినపత్రికలో కథనం వెలువడింది. విచారించిన అధికారులు ఉన్నతాధికారులకు నివేదిక అందించారు. చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

జీలుగ విత్తనాల పంపిణీ



హొన్నాజీపేటలో విత్తనాలను పంపిణీ చేస్తున్న చైర్మన్

ధర్పల్లి: హొన్నాజీపేట్ సొసైటీలో సోమవారం రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలను సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాలు కురిసిన తర్వాతే రైతులు జీలుగ విత్తనాలను చల్లుకోవాలని సూచించారు. జీలగ విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఏవో వెంకటేష్, సొసైటీ వైస్ చైర్మన్ మామిడి రాములు, సీఈవో గంగ నర్సయ్య, నాయకులు ఆర్మూర్ బాలరాజ్, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో..

ధర్పల్లి: మండలంలోని రైతులకు జీలుగ విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ తెలిపారు. ధర్పల్లి, హొన్నాజీపేట్, రామడుగు సొసైటీలలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పచ్చి రొట్ట విత్తనాలైన జీలుగ, జనుము విత్తనాలను వానకాలం వరి పంటకు ముందు సాగు చేసే 35 నుంచి 40 రోజుల దశలో భూమిలో కలియ దున్నడం వల్ల భూసారం పెరిగి పంట దిగుబడి పెరుగుతుందని పేర్కొన్నారు.

ఉమామహేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు



పూజలందుకుంటున్న శివలింగం

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో గల ఉమామహేశ్వర ఆలయంలో సోమవారం ఆలయ ప్రధానార్చకులు రాహుల్ త్రిపాఠి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం, అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

నిజామాబాద్‌అర్బన్: ఇంజనీరింగ్ కళాశాల ఫీజుల పెంపును నిరసిస్తూ సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ శశిధర్ మాట్లాడుతూ.. ఇప్పటికే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు లేక ఇబ్బందులు పడుతుంటే ఇంజనీరింగ్ ఫీజుల మోతతో ఇంకా ఇబ్బంది పెడుతోందన్నారు. ఫీజుల భారంతో చాలా మంది ఇంజినీరింగ్ విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. టీఏఎఫ్ఆర్‌సీకి తప్పుడు ఆడిట్ లెక్కలు సమర్పిస్తూ పేద విద్యార్థులను దోచుకుంటున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. డొనేషన్లు వసూలు చేస్తున్న కళాశాలను బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల ఫీజుల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. సోషల్ మీడియా కన్వీనర్ సునీల్, నగర కార్యదర్శి బాలకృష్ణ, యోగేష్, సిద్ధు, హేమంత్, రంజిత్, దుర్గాదాస్, రాజ్‌కుమార్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి కృషి

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి
- మొండిచింతలతండాలో జగదాంబ మాత ఆలయ ప్రారంభోత్సవానికి హాజరు



బడిబాట కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ధర్పల్లి: గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. డీబీ తండా జీపీ పరిధిలోని మొండిచింతల తండాలో నిర్మించిన జగదాంబ మాత ఆలయ ప్రారంభోత్సవంలో సోమవారం ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణ కోసం ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి గుడి నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. తండాలో రూ.60 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేసినట్లు తెలిపారు. తండాలో ఇప్పటికే 25 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే వారికి కూడా ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఐసీడీఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, నాయకులు సాయిరెడ్డి, చందు నాయక్, ఆర్మూర్ బాలరాజు, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

డిచ్‌పల్లి: సర్కారు బడులలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. సోమవారం డిచ్‌పల్లి ఖిల్లా జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. బడిబాటను విజయవంతం చేసి విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. హెచ్ఎం సీతయ్య, ఉపాధ్యాయులు శ్రీకాంత్, సంజీవ్ కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన నగర శివారు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. విలీన డివిజన్లలో పారిశుధ్య పనులు సక్రమంగా చేయడం లేదని, వీధి లైట్లు సరిగ్గా వెలగడం లేదని చెప్పారు. విలీన గ్రామాల్లో ఇంటి నెంబర్లు లేవని, మ్యుటేషన్ సమస్యలు కూడా ఉన్నాయని,వాటిని పరిష్కరించాలన్నారు. విలీన గ్రామాల సంపూర్ణ అభివృద్ధి కోసం డిటెయిల్డ్ రిపోర్టు తయారుచేసి ఇవ్వాలన్నారు. సీఎం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యేలా చూస్తానని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్,ఈఈ మురళీమోహన్‌రెడ్డి, డీఈ సుదర్శన్‌రెడ్డి,ఏఈపావని,తదితరులున్నారు.

హిందూ ధర్మ పునరుత్తేజానికి అహిల్యాబాయి కృషి



మాట్లాడుతున్న విజయ భవాని

సుభాష్‌నగర్: దేశంలోని ప్రముఖ దేవాలయాలైన కాశీ, ద్వారక, మథుర, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్, ఘృష్ణేశ్వర్ వంటి అనేక పుణ్యక్షేత్రాలను అహిల్యాబాయి హోల్కర్ పునరుద్ధరించి హిందూ ధర్మ పునరుత్తేజానికి కృషి చేశారని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు విజయ భవాని పేర్కొన్నారు. సోమవారం నగర బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన మహారాణి అహిల్యాబాయి హోల్కర్ 300వ జయంతి కార్యక్రమంలో భాగంగా కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ భవాని మాట్లాడుతూ.. యుద్ధ విద్యల్లో స్త్రీలను ప్రోత్సహించి మహిళా సేనను ఏర్పాటు చేశారని, వితంతువులకు భర్త ఆస్తి సంక్రమించేలా కృషి చేశారని కొనియాడారు. కాలువలు, చెరువులు తవ్వించి వ్యవసాయ అభివృద్ధికి ఆమె పాటుపడ్డారన్నారు.

అహిల్యాబాయి శివభక్తురాలు: దినేష్ కులాచారి

అహల్యాబాయి శివ భక్తురాలని, మధ్యభారత మాళ్వా ప్రాంతంలోనే కాక దేశమంతటా శివాలయాలను నిర్మించారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అన్నారు. మహ్మదీయుల దాడుల్లో శిథిలమైన అనేక ఆలయాలను పునర్నిర్మించారని గుర్తుచేశారు. ప్రజలకు ఉపాధి కల్పించేందుకు అహిల్యాబాయి పరిశ్రమలను నెలకొల్పిందని, మహేశ్వర్ వస్త్ర పరిశ్రమ నేటికీ కొనసాగుతూనే ఉందన్నారు. ప్రతిఒక్కరికి ఆమె ఆదర్శప్రాయురాలని, భారతదేశ సంస్కృతికి ఆమె చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆమె పేరిట స్త్రీ శక్తి పురస్కారాన్ని అందిస్తుందన్నారు. నాయకులు లక్ష్మీనారాయణ, పంచరెడ్డి ప్రవళిక, పద్మారెడ్డి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి జీవితం నేటి తరానికి ఆదర్శం



మాట్లాడుతున్న సీపీఎం నేత రమేష్‌బాబు

నిజామాబాద్ సిటీ: సీపీఎం అగ్రనాయకులు, దివంగత మాజీ ఎంపీ పుచ్చలపల్లి సుందరయ్య నిరాడంబర జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం రమేష్‌బాబు మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఒకరన్నారు. అంటరానితనం, వివక్షత, ఇతర సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా తన చిన్నతనం నుంచే పోరాడారని గుర్తు చేశారు.ఉన్నత భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య భూస్వాములకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలను నిర్వహించారన్నారు. తన ఆస్తులను, జీవితాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేసి నిరాడంబర జీవితాన్ని గడిపారని తెలిపారు. నాయకులు పెద్దివెంకట్రాములు, సుజాత, కటారి రాములు, నరసయ్య, శిల్ప లింగం, ఉద్ధవ్, శేఖర్ గౌడ్, శంకర్, దినేష్, విశాల్, లావణ్య పాల్గొన్నారు.

సమాచారం..

నేటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

సిరికొండ: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు, ఎస్‌జీటీలకు నేటి నుంచి ఈనెల 25 వరకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో రాములు సోమవారం తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు ఉదయం 9 గంటల వరకు రావాలని ఎంఈవో సూచించారు.

21, 22 తేదీల్లో ఆలిండియా సంయుక్త కిసాన్ సభ

నిజామాబాద్ సిటీ: కార్మిక, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21, 22 తేదీల్లో ఆలిండియా సంయుక్త కిసాన్ సభ నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్‌పీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి యార్లగడ్డ సాయిబాబా తెలిపారు. సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. బుధ, గురువారాల్లో జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



లింగసముద్రంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్



ఎల్లమ్మకుంటలో .. పంచాయతీ కార్యదర్శి యాదగిరి

డిచ్‌పల్లి: పేదల సొంతింటి కల నెరవేర్చేందుకే తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని డిచ్‌పల్లి ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం డిచ్‌పల్లి మండలం లింగసముంద్రంలో ఇద్దరు లబ్ధిదారులకు సంబంధించి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎంపీవో ముగ్గు వేసి భూమిపూజ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి లావణ్య, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులతో కలిసి స్థానిక నాయకులు సోమవారం భూమిపూజ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లోల్ల సాయిరెడ్డి మోపాల్‌లో, కాంగ్రెస్ ఆదివాసి గిరిజన చైర్మన్ కెతావత్ యాదగిరి ఎల్లమ్మకుంటలో ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ చేశారు.

సిరికొండలో..

సిరికొండ: మండల కేంద్రంతో పాటు ముషీర్‌నగర్‌లో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు అధికారులు, కాంగ్రెస్ నాయకులు సోమవారం ముగ్గు పోశారు. కాంగ్రెస్ నాయకులు దేగాం సాయన్న, శోభన్, ఆసిఫ్, రాము, పంచాయతీ కార్యదర్శి వినిల్, కారోబార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.5 వేల నగదు ప్రోత్సాహకం

ఇందల్వాయి: గౌరారం గ్రామంలో 58 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తన వంతుగా రూ.5 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందించనున్నట్లు మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం ముగ్గు పోసిన 8 మందికి రూ.5 వేల చొప్పున రూ.40 వేలను ఎంపీడీవో అనంత్ రావు సమక్షంలో ఇమ్మడి గోపి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరు పేదల సొంతింటి కలను సాకారం చేయడం హర్షణీయమని, అందుకు తన వంతు సహకారం అందిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు.



సిరికొండలో.. కాంగ్రెస్ నాయకులు



నగదు అందిస్తున్న మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి

ప్రకృతి సాగు శిక్షణలో ఆదర్శ రైతు



డొంకేశ్వర్(ఆర్మూర్): కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో అన్ని జిల్లాల రైతులకు, ఎన్‌జీవోలకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇస్తోంది. ఈ నాలుగు రోజుల శిక్షణకు జిల్లా నుంచి ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామానికి చెందిన సేంద్రియ సాగు చేస్తున్న ఆదర్శ రైతు పాపారావు వెళ్లారు. రసాయనాలు లేకుండా పంటలు పండించే విధానంపై అధికారులు అవగాహన కల్పించగా, తను చేస్తున్న ప్రకృతి సాగుపై పాపారావు కూడా అనుభవాలను శిక్షణలో పంచుకున్నారు. రైతులంతా ఆర్గానిక్ సాగు వైపు మళ్లాల్సిన అవసరం చాలా ఉందన్నారు. రసాయనాలు వాడితే నేలకు నష్టం జరగడంతో పాటు పండించిన ఆహారాన్ని తిన్న మనుషులు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. హైదరాబాద్‌లో అధికారులు ఇచ్చిన కొత్త సూచనలు, సలహాలను నిజామాబాద్ జిల్లా రైతులకు అందించి ప్రకృతి సాగు చేసే దిశగా కృషి చేస్తానన్నారు.

లబ్ధిదారులు లంచాలు ఇవ్వొద్దు



భూమిపూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

ఎడపల్లి(బోధన్): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎవరూ కూడా లంచాలు ఇవ్వొద్దని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం ఎడపల్లి మండలం నెహ్రూ నగర్, అంబం, ఎడపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... లబ్ధిదారులు కూడా ఎవరికైనా నాయకులకు కానీ, అధికారులకు కానీ లంచాలు ఇచ్చినట్లు తెలిస్తే ఇళ్లను రద్దు చేయడమే కాక క్రిమినల్ కేసులు పెడతామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకను ఉచితంగా ఇస్తామన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు సూచించిన మేరకు ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు. రాష్ట్ర సహకార సంఘాల సంస్థ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతిరెడ్డి రాజిరెడ్డి, తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభించాలి



వార్డు ఆఫీసర్లు, ఇతర సిబ్బందితో సమావేశమైన బల్దియా కమిషనర్ దిలీప్ కుమార్

- మున్సిపల్ కమిషనర్ ఎస్.దిలీప్ కుమార్
- బల్దియా కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, ఏఈలతో ప్రత్యేక సమావేశం

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారు పనులు వెంటనే ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.దిలీప్ కుమార్ సూచించారు. సోమవారం బల్దియా కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, ఏఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఏఈ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన నిబంధనలు వివరించారు. కార్పొరేషన్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల నమోదు తదితర ప్రక్రియను వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో 762 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. వారందరికి డివిజన్ల వారీగా ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. ముందుగా ఇంటికి సంబంధించిన ముగ్గు పోయాలని, తర్వాత పనుల కోసం సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి వార్డు ఆఫీసర్ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన యాప్‌ను తమ మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలని, అందులోనే లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. హౌజింగ్ కార్పొరేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ చిదుర రమేష్, డీఈ సుదర్శన్‌రెడ్డి, ఏఈ పావని, భూమేశ్వర్, షాదుల్లా, వార్డు ఆఫీసర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులున్నారు.

ముస్లింలకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది రఘునాథ్

- తెలంగాణ హైకోర్టు న్యాయవాది రఘునాథ్
- ఓ ప్రయివేట్ హోటల్‌లో చట్టంపై రౌండ్ టేబుల్ సమావేశం

నిజామాబాద్ రూరల్: కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా కొత్త వక్ఫ్ సవరణ చట్టం తీసుకువచ్చిందని తెలంగాణ హైకోర్టు న్యాయవాది వి.రఘునాథ్ అన్నారు. సోమవారం నగరంలోని హోటల్ లహరీలో కొత్త వక్ఫ్ సవరణ చట్టంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రఘునాథ్ హాజరై మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో అందరికి సమాన హక్కులు రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. ప్రతి మనిషికి ప్రాథమిక హక్కు ఉంటుందని దానిని హరించే శక్తి ఎవరికి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు, మేధావులు, ముస్లిం మత పెద్దలు.. కొత్త వక్ఫ్ సవరణ చట్టం పట్ల తీవ్రత వ్యతిరేకత ప్రదర్శిస్తున్నారని అన్నారు. నాన్ ముస్లింలకు కూడా ఈ చట్టం వర్తింపజేయడం విడ్డూరమని అన్నారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన మేధావులు కొత్త వక్ఫ్ సవరణ చట్టంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. వీటికి రఘునాథ్ సమాధానం ఇచ్చారు. డాక్టర్ ఉస్మాన్, సుహాస్, డాక్టర్ రవీందర్‌రెడ్డి, ఆకుల ప్రసాద్, రత్నాకర్, భక్తవత్సలం, ఆకుల పాపయ్య, దండి వెంకట్, నీరడి లక్ష్మణ్, మైనార్టీలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలి



అర్గుల్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న దేవారం

జక్రాన్‌పల్లి: ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని ప్రజాపంథా, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు బి.దేవారం అన్నారు. సోమవారం జక్రాన్‌పల్లి మండలంలోని అర్గుల్‌లో ఉపాధి కూలీలను కలిసి మాట్లాడారు. ఉపాధి కూలీలకు పని చోట ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు. ఉపాధి కూలీలకు 365 రోజులు ఉపాధి కల్పించాలన్నారు. పని చేసిన వారికి కూలీ డబ్బులు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. దేశంలోని బీజేపీ ప్రభుత్వం అంబానీ, అదానీలకు అండగా ఉండి వారి రుణాలను మాఫీ చేస్తోందన్నారు. ఉపాధి కూలీలు తమ న్యాయమైన పని దినాల కోసం ఉద్యమించాలన్నారు. కూలీలకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	95,800	వెండి(కిలో)	1,01,000
22 క్యారెట్స్	88,430		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	150	200	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	25	50
పాలకూర	25	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	వామగడ్డ	60	80
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	80	మామిడికాయ	40	60

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 సింగిల్-1.30, 7.30 యమదొంగ-4.10, 10.30
- స్క్రీన్-2 సింగిల్ 11.00,4.30,10.30
- హిట్-1.30, 7.20
- స్క్రీన్-3 మిషన్ ఇంపాజిబుల్-10.20,4.30, 7.30
- మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్ 2డీ)-1.30, 10.40

పీవీఆర్ మల్టీ ఫ్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 మిషన్ ఇంపాజిబుల్-10.10, 4.25, 10.40 సింగిల్ -1.40, 7.55
- స్క్రీన్-2 డెవిల్స్ డబుల్ నెక్స్‌ట్ లెవెల్- 11.15, 10.50 - లవ్‌లీ-(3డీ)-2.05 సింగిల్-4.35
- మిషన్ ఇంపాజిబుల్ -7.20
- స్క్రీన్-3 లెవన్ -11.40
- యమదొంగ-1.35 - శుభ్రం- 8.05
- ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(ఇంగ్లీష్)-10.45
- స్క్రీన్-4 ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్ - 11.20, 1.50, 7.35 హిట్ -4.20, 10.05

లలితామహల్ యమదొంగ **దేవి** సింగిల్

నటరాజ్ మిషన్ ఇంపాజిబుల్

విజయ్ హిట్